

మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (టీబీఎఫ్) ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కే తారకరామారావు



హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ కరచాలనం

### ఆదర్శంగా తెలంగాణ

కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ-ప్రైడ్ దేశానికే ఆదర్శం. దళిత సమాజాభివృద్ధికి బీఆర్ఎస్ చేస్తున్న కృషిని అందరూ ఆమోదించాలి. డిక్కీకి కేటాయించిన 2.7 ఎకరాల్లో నిర్మించే దళిత్ క్యాపిటల్ సెంటర్‌కు ప్రభుత్వం తరఫున సాయం అందిస్తామని చెప్పడం సంతోషకరం. దళితుల కోసం 9 ఏండ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఎంతో చేసింది. మంచి చేసిన పార్టీకి కృతజ్ఞత చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నాం.

- పద్మశ్రీ నర్రా రవికుమార్, డిక్కీ అధ్యక్షుడు

### దళితబిడ్డగా గర్వంగా ఉన్నది

ఇన్నాళ్లూ నేకొక దళితబిడ్డను అని చెప్పుకోవడానికి చాలా సిగ్గుపడేది. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సహకారం, డిక్కీ ప్రోత్సాహంతో పారిశ్రామికవేత్తగా ఎదిగాను. పెట్‌గ్రూమ్ స్టార్టప్‌తో దాదాపు 40 కుటుంబాలకు ఉపాధి కల్పించగలిగాను. జాబ్‌సీకర్‌గా కాదు.. జాబ్‌మేకర్‌గా ఓ దళితబిడ్డనని సగర్వంగా చెప్పుకుంటున్నాను. ఈ వేదిక మీదనుంచి నేను బల్లగుద్ది చెప్తున్నా ఐయామ్ దళిత్. ప్రభుత్వ సహకారంతో ఎంతోమందికి ఉపాధి చూపించగలను. నా వెనుక ఉన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు.

- చైత్ర, మహిళా ఆంత్రప్రెన్యూర్

# కసాయి చేతిలో తెలంగాణను పెట్టొద్దు

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఏమోకానీ.. ఆరు నెలలకో సీఎం గ్యారెంటీ..

### రాహుల్, మోదీ తెలంగాణను గెలవాలనుకుంటున్నారు? కానీ మేం తెలంగాణను గెలిపించాలనుకుంటున్నాం

డిక్కీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలతో ఇష్టాగోష్టి

- అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి
- తెలంగాణ ప్రగతిరేఖ ముఖ్యమంత్రి కేసీఆర్
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక చోదక శక్తి హైదరాబాద్
- రాజధానిని నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రానికి దెబ్బ
- టీబీఎఫ్, చేనేతల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

హైదరాబాద్/సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): తొమ్మిదిన్నరేండ్లుగా వివిధ రంగాల్లో అసాధారణ విజయాలు సాధిస్తున్న తెలంగాణను కసాయి చేతిలో పెట్టొద్దని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు పిలుపునిచ్చారు. నిత్యం పదవుల కోసం కొట్లాడుకునే పార్టీలు అభివృద్ధి చేయలేవని, కుర్చీలు కాపాడుకోవడానికే వారికి సమయం సరిపోతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతి కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ఆధ్వర్యంలోని సుస్థిర ప్రభుత్వం, సమర్థనాయకత్వం వల్లే అభివృద్ధి సాధ్యమైందని వివరించారు. తెలంగాణ భవిష్యత్‌కు అత్యంత కీలకమైన ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ (టీబీఎఫ్), తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వేర్వేరుగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంతోపాటు 'దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (డీఐసీసీఐ)' ఆధ్వర్యంలోని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఇష్టాగోష్టిలో మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో

> తెలంగాణ ఆర్థిక చోదకశక్తి హైదరాబాద్. రాష్ట్ర జీడీపీలో 45 నుంచి 50 శాతం ఇక్కడి నుంచే వస్తున్నది. ఇటువంటి హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రం కుంటుపడుతుంది.
> - మంత్రి కేటీఆర్



డీఐసీసీఐ ఆధ్వర్యంలోని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఇష్టాగోష్టిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మంత్రి కేటీఆర్

కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణకు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్నదని, ఇక్కడ శాంతిభద్రతలు బాగుంటాయని, కులం పేరిట కుంపట్లు, మతం పేరిట మంటలు, ప్రాంతం పేరిట పంచాయితీలు పెట్టరన్న నమ్మకంతోనే గుజరాతీలు, ఇతర దేశాలవారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారని వివరించారు. అందుకే ఇక్కడ సంపద సృష్టి జరుగుతున్నదని తెలిపారు. 'అభివృద్ధి మా కులం, సంక్షేమమే మా మతం' అనే స్ఫూర్తితో ముందుకుసాగుతున్నామని చెప్పారు.

> కాంగ్రెస్ వస్తే ఆరు గ్యారెంటీలు ఏమో కానీ.. ఆరు నెలలకో సీఎం గ్యారెంటీ. రాహుల్‌గాంధీ, మోదీకి 29 రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి మాత్రమే. వారు తెలంగాణను గెలవాలని అనుకుంటున్నారు. మేం తెలంగాణను గెలిపించాలని అనుకుంటున్నాం.
> - మంత్రి కేటీఆర్

#### మా పనితీరు మీ ముందున్నది

రెండున్నరేండ్లు కరోనా, మూడుసార్లు ఎన్నికలతో మరో ఏడాది పోగా.. నికరంగా ఆరున్నరేండ్లు మాత్రమే పనిచేయగలిగామని కేటీఆర్ వివరించారు. కరోనా వల్ల రెండేండ్లు వృథా అయి రాష్ట్రం రూ.లక్ష కోట్లు నష్టపోయిన కష్టకాలంలోనూ హైదరాబాద్‌లో రోడ్లు వేశామని చెప్పారు. ఆరున్నరేండ్ల ప్రభుత్వ పనితీరు మీ ముందు ఉన్నదని, 65 ఏండ్ల పాలకులు ఏమి చేశారో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

#### మళ్లీ బీఆర్ఎస్ వస్తేనే అభివృద్ధి

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు మనకు ముగ్గురు ముఖ్యమంత్రులు మాత్రమే గుర్తొస్తారని కేటీఆర్ చెప్పారు. ప్రో బిజినెస్, ప్రో అర్బన్, ప్రో ఐటీ అనేవి చంద్రబాబు మాడల్

> తెల్లారి లేస్తే పంచాయతీలు, కీచులాటలు, పదవుల కోసం కొట్లాటలు, కుర్చీలను కాపాడుకోవడానికి సమయం సరిపోకపోతే.. ఆ పార్టీలు మన కోసం ఎప్పుడు పని చేస్తారో ఆలోచించాలి. స్థిరమైన ప్రభుత్వం, ధృఢమైన నాయకత్వం రాష్ట్రానికి అవసరం. ప్రగతి, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి.
> - మంత్రి కేటీఆర్

అని, ప్రో రూరల్, ప్రో అగ్రికల్చర్, ప్రో పూర్ అనేవి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విధానమని, అన్ని రంగాల అభివృద్ధే సీఎం కేసీఆర్ మాడల్ అని మంత్రి కేటీఆర్ వివరించారు. ప్రపంచంలోనే తెలంగాణ ప్రోగ్రెసివ్ స్టేట్ అని తెలిపారు. ఢిల్లీలో అడగాల్సిన అక్కర్లేకుండా గల్లీలోనే ఉండి నిర్ణయాలు తీసుకుని అమలు చేసే సత్తా ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. ఈ అరుదైన అవకాశాన్ని పోగొట్టుకోకుండా ఈ ప్రగతి, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని పేర్కొన్నారు.

#### పెనం నుంచి పొయ్యిలో పడ్డ కర్ణాటక

కర్ణాటక పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టుగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 40% కమీషన్ అని బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపితే, ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు చదరపు అడుగుకు రూ.400 వరకు బిల్డర్స్ నుంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి అన్యాయం చేశామని కర్ణాటక రైతులు ఇక్కడకు వచ్చి ప్రచారం చేస్తున్నారని వివరించారు. కర్ణాటకలో దీపావళి పండగ రోజు కరెంట్ లేదని, వెలుగుల పండగను చీకట్లో చేసుకున్నామంటూ అక్కడి ప్రజలే సోషల్ మీడియాలో ఆవేదన చెందారని గుర్తుచేశారు. ఇటువంటప్పుడు కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? ఆలోచించాలని

> ఇవి తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. బీఆర్ఎస్‌ది చేతల ప్రభుత్వం. ఎవరి చేతిలో రాష్ట్రాన్ని పెట్టాలో ఆలోచించకపోతే ప్రజలే నష్టపోతారు. అందరూ ఆలోచించి ఓటెయ్యాలి.
> - మంత్రి కేటీఆర్

విజ్ఞప్తి చేశారు. నామినేషన్ రిజక్ట్ అయిన జానారెడ్డి సహ కాంగ్రెస్‌లో ప్రతి ఒక్కరూ సీఎం అభ్యర్థేనని, ఆ పార్టీలో 11 మంది సీఎం అభ్యర్థులు ఉన్నారని ఎద్దేవా చేశారు.

#### 20% పెరిగిన భూముల ధరలు

రాష్ట్రం ఏర్పడిన కొత్తలో హైదరాబాద్‌లో భూముల ధరలు పడిపోతాయంటూ ఎన్నో అపోహలు, అనుమానాలు సృష్టించారని, కానీ నేడు హైదరాబాద్ సహ రాష్ట్రమంతటా 10 నుంచి 20% రెట్లు పెరిగాయని కేటీఆర్ గుర్తు చేశారు. భూముల విలువ పెరగడంతో రైతుల్లో ధీమా వచ్చిందని, ఆత్మవిశ్వాసం పెరిగిందని చెప్పారు.

#### ఐటీలో ఏడాదిలో 25 ఏండ్ల వృద్ధి

నీళ్లు, నిధులు, నియమకాలు అనే ఉద్యమ ట్యాగ్‌లైన్‌తో ఏర్పడిన తెలంగాణలో తొలి ప్రాధాన్యంగా ఇరిగేషన్, విద్యుత్తు రంగంపై దృష్టి పెట్టామని కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం, సీతారామ, పాలమూరు-ఎత్తిపోతల పథకంతోపాటు చిన్న, చిన్న ప్రాజెక్టులు కలిపి రూ.లక్షా 85 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని తెలిపారు. వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉన్నదని, విద్యుత్తురంగంలో అదే స్థాయి విజయాలు సాధించామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన నాడు ఐటీ రంగంలో 3.20 లక్షల ఉద్యోగాలు ఉంటే నేడు 10 లక్షలకు చేరువ అయ్యాయని తెలిపారు. 1989లో బేగంపేటలో ఐటీ కంపెనీ ఏర్పడిన నాటి నుంచి 2014 వరకు 25 ఏండ్లలో ఐటీ ఎగుమతుల విలువ రూ.56 వేల కోట్లు ఉంటే 2022-23 ఒక్క సంవత్సరంలోనే రూ.57 వేల కోట్లకు చేరిందని వివరించారు. హైదరాబాద్ నగరం గడిచిన రెండేండ్లుగా ఐటీ ఉద్యోగాల కల్పనలో బెంగుళూరు దాటిందని వెల్లడించారు. సమావేశంలో టీబీఎఫ్ ప్రతినిధులు జక్కా వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, గోపాల్‌రావు, జంట నగరాల బిల్డర్లు పాల్గొన్నారు.

> ఏ దేశంలోనైనా అట్టడుగువర్గాల ప్రజల కోసం, సకలవర్గాల మేలు కోసం దమ్మున్న పనులు చేసేవారు నిజమైన నాయకులవుతారు. వారే చరిత్ర పుటల్లో చెరగని సంతకమవుతారు. అలాంటి దమ్మున్న నాయకుడు కేసీఆర్. తెలంగాణ చరిత్రలో కేసీఆర్‌ది చెరగని సంతకం.
> - మంత్రి కేటీఆర్

### చేనేత రుణాలు మాఫీ చేస్తాం

- ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తామని, చేనేతమిత్ర పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పెంచుతామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. గత నెల చేనేతమిత్ర డబ్బులు ఇవ్వడానికి ఎన్నికల కమిషన్ అనుమతి కోరామని, రెండు, మూడురోజుల్లో ఆ డబ్బులు అకౌంట్లలో జమచేస్తామని చెప్పారు. వరంగల్‌లో బ్రహ్మాండమైన టెక్స్‌టైల్ పార్కు పెట్టుకున్నామని, భవిష్యత్‌లో గద్వాల, దుబ్బాక, నారాయణపేట, మునుగోడుతోపాటు మరికొన్నిచోట్ల టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నాగోల్‌లో నిర్వహించిన చేనేతల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ.. నేతన్నల ఆత్మహత్యలకు అసమర్థ కాంగ్రెస్ విధానాలే కారణమని మండిపడ్డారు. వీటన్నింటికి కారణం కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. మన కంటే ఎకరం ఎక్కువ ఉంటే.. రైతుబంధు కూడా ఎక్కువే వస్తదని, మరి దానికి అక్కసు పడటం సరికాదని చెప్పారు. పదేండ్లలోనే తెలంగాణ తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర వన్ స్థాయికి ఎదిగిందని, ఇంత సంపదను సృష్టించింది కేసీఆరేనని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ.. చేనేతల కోసం ఎప్పుడూ కేసీఆర్ పరితపిస్తూ ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో పవర్‌లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పద్మశ్రీ గోవర్ధన్, మండల శ్రీరాములు, మార్కండేయ, ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ సత్యప్రసాద్, సిరిసిల్ల సెస్ డైరెక్టర్ లక్ష్మన్న, కర్ణాటి శ్రీనివాస్, సుధాకర్, శ్రీధర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### దళిత క్యాపిటల్ సెంటర్‌గా తెలంగాణ

75 ఏండ్ల స్వతంత్ర భారతంలో దళితుల గురించి ఆలోచించింది ఒక్క బీఆర్ఎస్ పార్టీయేనని, దళితబంధు వంటి పథకాలను ఓట్ల కోసం తీసుకురాలేదని, అట్టడుగున ఉన్న దళిత సామాజికవర్గాన్ని అందలం ఎక్కించేందుకు మాత్రమే తీసుకొచ్చామని మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలతోపాటు దళిత సమాజాభివృద్ధి కోసం తెలంగాణను ప్రయోగశాలగా, మన రాష్ట్రాన్ని దళిత క్యాపిటల్ సెంటర్‌గా మార్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతామని హామీ ఇచ్చారు. డిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఇష్టాగోష్టిలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన సీడీపీ, టీప్రైడ్, డిక్కీ వంటి వేదికల ద్వారా ఎంతోమంది అణగారినవర్గాలకు చెందినవారు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని వివరించారు. ఒక్కో దళిత ఆంత్రప్రెన్యూర్ విజయగాథ వింటుంటే గర్వంగా ఉన్నదని చెప్పారు. కార్యక్రమంలో దాసరి అరుణ, కే రవికుమార్, జే సీతారాం, దాసరి నారాయణ, సురేశ్‌నాయక్, మున్నారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యువ దళిత పారిశ్రామికవేత్తలు తమ విజయగాథలను మంత్రి కేటీఆర్‌కు వివరించారు.

# పెద్ద కొడుకు కేసీఆర్‌కే మా ఓటు!

- నాకు పిల్లలు లేరు.. కేసీఆరే నా పెద్ద కొడుకు
- పింఛన్ డబ్బులతోనే నాకు బుక్కాడుతున్నది
- యూట్యూబ్ చానల్‌తో వృద్ధురాలి కంటతడి
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో



ఓ యూట్యూబ్ చానల్‌తో మాట్లాడుతూ కంటతడి పెట్టుకుంటున్న వృద్ధురాలు

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): తనకు పిల్లలు లేరని, కేసీఆరే తన పెద్ద కొడుకని, ఆయనకే ఓటేస్తానని ఓ వృద్ధురాలు చెప్పారు. తమకు పెద్దకొడుకులా నెలనెలా డబ్బులు ఇస్తున్నాడని, ఒక్కసారిగా భావోద్వేగానికిలోనై కంటతడి పెట్టుకున్నారు. ఈ వీడియో ఎక్స్ (ట్విట్టర్)లో వైరల్‌గా మారడంతో మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ సన్నివేశం హృదయాన్ని హత్తుకొనేలా ఉన్నదని వ్యాఖ్యానించారు. ఇలాంటి కోట్లాది మంది ఆత్మీయుల ఆశీస్సులు కేసీఆర్‌ను మళ్లీ గెలిపిస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న ఓ యూట్యూబ్ చానల్‌తో సదరు వృద్ధురాలు మాట్లాడారు. పనికి పోయేందుకు చేతకావడంలేదని, సీఎం కేసీఆర్ ఇచ్చే పెన్షన్ పైసలతోనే సర్దుకొని తింటున్నట్టు చెప్పిన ఆమె మాటలు పలువురిని నెటిజన్లను కంటతడి పెట్టిస్తున్నాయి. నెల నెలా రూ.2,016 పెన్షన్ వస్తున్నట్టు ఆమె చెప్పారు. తనకు పిల్లలు లేరని, చూసుకొనేవారు ఎవరూ లేరని, ఇప్పుడైతే రెక్కాడుతున్నది, బుక్కాడుతున్నదని, మునుముందు ఎలా ఉంటుందో తెలియని పేర్కొన్నారు. ఎవరికి ఓటు వేద్దామని అనుకుంటున్నారు? ఎవరు గెలవాలని మీరు కోరుకుంటున్నారు? అనే ప్రశ్నకు కేసీఆరే గెలవాలని, ఆయనే తమకు పెద్దకొడుకులా నెలనెలా డబ్బులు ఇస్తున్నాడని ఒక్కసారిగా భావోద్వేగానికిలోనై కంటతడి పెట్టుకున్నారు.



మంగళవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాలలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రోడ్‌షోకు భారీగా హాజరైన ప్రజలు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

# బీఆర్ఎస్‌కు మద్దతుగా కర్ణాటక వాసి ప్రచారం

- కర్ణాటకలో కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం లేదు
- తెలంగాణలో సంక్షేమ పథకాలు బాగున్నాయంటూ కితాబు



మొగుడంపల్లి మండలంలోని మాడ్గిలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీదర్ జిల్లా రాజాగిరి గ్రామావాసి నర్సింహను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, నవంబర్ 14: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని బీదర్ జిల్లా రాజగిరి గ్రామనికి చెందిన నర్సింహ విమర్శించారు. మంగళవారం మొగుడంపల్లి మండలంలోని మాడ్గి గ్రామంలో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కర్ణాటకలో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ వ్యవసాయనికి కరెంట్ సక్రమంగా సరఫరా చేయడం లేదని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కలిపిస్తామని హామీనిచ్చి సరిగ్గా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయని, కర్ణాటకలో ఇలాంటి పథకాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు నర్సింహను అభినందించారు.

# సీల్డ్ కవర్ సీఎం కావాలా.. సింహంలాంటి కేసీఆర్ కావాలా?

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆరు నెలలకో సీఎం

- గెలవలేని వారే గుంపులుగా వస్తారు
- కేసీఆర్‌ను ఓడించేందుకు ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక నుంచి దండయాత్ర
- ఫ్లోరోసిస్ దరిద్రం కాంగ్రెస్‌దే
- చిట్యాల రోడ్ షోలో మంత్రి కేటీఆర్

యాదాద్రి భువనగిరి, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): సింహంలాంటి కేసీఆర్ కావాలో? సీల్డ్ కవర్‌లో వచ్చే సీఎం కావాలో తేల్చుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఫ్లోరోసిస్‌తో నాశనం చేసిన దరిద్రం కాంగ్రెస్‌దేనని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అంటే ఆరు నెలలకో సీఎం అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఉండగా తెలంగాణకు సీల్డ్ కవర్ ముఖ్యమంత్రి అవసరం లేదని తేల్చి చెప్పారు. మంగళవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాలలో ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ముఖ్యమంత్రి ఎవరు అవుతారో కూడా తెలియదని విమర్శించారు. పోటీలో లేని జానారెడ్డి కూడా తాను సీఎం అవుతానని అంటున్నారని, గెలవకపోతే గడ్డం తీయబోనని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారని ఎద్దేవా చేశారు.

#### సంక్రాంతి గంగిరెద్దుల్లా కాంగ్రెస్, బీజేపీ నేతలు

జనంలో లేని కాంగ్రెస్, బీజేపీ నేతలు సంక్రాంతి గంగిరెద్దుల్లా వస్తున్నారని మంత్రి కేటీఆర్ విమర్శించారు. బక్క పలుచని కేసీఆర్‌ను ఓడించేందుకు ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక నుంచి దండయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ, అమిత్‌షా, యోగి ఆదిత్యనాథ్ తోపాటు 15 మంది కేంద్రమంత్రులు, సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక, కర్ణాటక కాంగ్రెస్ నేతలు వస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో వారికి నాయకులే లేరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నాణ్యతలేని కరెంట్, కాలిపోయే మోటార్లు, ఎరువులు, విత్తనాల కొరత తప్పదని హెచ్చరించారు. తాము అధికారంలోకి వస్తే తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 'కేసీఆర్ బీమా-కుటుంబానికి ధీమా' పథకంతోపాటు సన్నబియ్యం పంపిణీ చేస్తామని, 18 ఏండ్లు నిండిన అర్హులైన ఆడబిడ్డలకు ప్రతినెల రూ. 3,000 చొప్పున ఖాతాలో జమచేస్తామని చెప్పారు. డిసెంబరు 3 తర్వాత వంటగ్యాస్‌ను రూ. 400కే అందిస్తామని, రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామని వివరించారు.

#### మిడిసిపడుతున్న కోమటిరెడ్డి బ్రదర్స్

కోమటిరెడ్డి బ్రదర్స్ డబ్బు మదంతో మిడిసిపడుతున్నారని, వారికి ఓటమి తప్పదని మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమైపోయిందని, నకిరేకల్‌లో చిరుమర్తి లింగయ్య గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లగొండ, యాదాద్రి జడ్పీ చైర్మన్లు బండ నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు చెరుకు సుధాకర్, చాడ కిషన్‌రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.